క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలకు కంభం వాసికి ఆహ్వానం

కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు మార్టిన్ లూథర్‌కు ఈ నెల 9, 10వ తేదీల్లో తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో జరిగే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందింది. బ్రహ్మోత్సవాలను ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ, శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా 48 గంటలు నిరాటంకంగా దాదాపు 1500 మంది కవులు, కళాకారులు పాల్గొననున్నారు. ఆహ్వానం అందుకున్న ఉపాధ్యాయుడిని ఎంఈఓ మాల్యాద్రి, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

వేడుకగా శ్రీరామ నవమి ఉత్సవాలు


పూజలు చేస్తున్న నాయకులు

(పాతపాడు) కొనకనమిట్ల: శ్రీరామ నవమి పండగ పురస్కరించుకొని మండలంలోని పాతపాడు గ్రామంలో మూడవరోజు శనివారం శ్రీరామ నవమి ఉత్సవాలు వేడుకగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. నవమి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి ప్రదర్శించిన చెంచులక్ష్మి పౌరాణిక నాటకం అలరించింది.

వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, జెడ్పీటీసీ అక్కి దాసరి ఏడుకొండలు, సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చిన్నరామరెడ్డి , నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, పెద్దరామిరెడ్డి, పులి వెంకటరెడ్డి, చిరుగురి కోటేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వర్లు, పోలసాని నారాయణరెడ్డి, గురుస్వామి రెడ్డి, గుంటక నారాయణ, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

కొనకనమిట్ల: వెలుగొండ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి భక్తులు నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవరెడ్డి, చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు గౌడ సంఘ నేతల సమావేశం

బేస్తవారిపేట: స్థానిక బస్టాండ్‌లోని కంచర్ల కాంప్లెక్స్‌లో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ సంఘ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కంచర్ల కోటయ్య గౌడ్, గౌడ సంఘ అధ్యక్షుడు బత్తిన వెంకటేశ్వర్లు, ప్రసాద్‌గౌడ్ తెలిపారు. గౌడ సంఘ సమావేశంలో సమస్యలు, నూతన కమిటీ ఏర్పాటు, ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. మండలంలోని అన్నీ గ్రామాల్లోని గౌడ సంఘీయులు తప్పక హాజరు కావాలని కోరారు.

నేటి గంగమ్మ తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తి


అమ్మవారి మూల విరాట్

కురిచేడు: మండలంలోని గంగదొనకొండ గంగాభవాని అమ్మవారి తిరునాళ్లకు ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జరగనున్న తిరునాళ్లకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. భక్తుల సౌకర్యార్థం అన్నదానం, తాగునీరు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు విద్యుత్ ప్రభలు నిర్మించి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

జెడ్పీ నిధులతో ఈద్గా అభివృద్ధి


ఈద్గాలో గోడ నిర్మిస్తున్న కూలీలు

కురిచేడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదురుగా ఉన్న ఈద్గాను జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు షేక్ మౌలాలీ, షేక్ మిరావలి తెలిపారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి.. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డితో మాట్లాడి రూ.10 లక్షలు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. ఈద్గాకు ఉత్తరం వైపు ప్రహరీ, ముందు వైపు గేటుకు ఇరువైపులా గోడలు, ఈద్గా అడుగున ప్లాట్‌ఫాంలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మిస్తున్నట్లు వివరించారు. నిధులు మంజూరు చేసిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, అందుకు సహకరించిన జెడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

పని చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలి

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

తాళ్లూరు: ప్రజల ఆర్థిక అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతు తెలిపి పది కాలాల పాటు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆకాంక్షించారు. కొత్తపాలెం, మాధవరం గ్రామాల్లో శుక్రవారం రాత్రి గుంటి గంగా భవాని తిరునాళ్ల సందర్భంగా మందిరాల సంబరాలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయక అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. బీసీలకు సముచిత స్థానం వైఎస్సార్ సీపీలోనే దక్కిందని, కేవలం ప్రతిపక్షాలు ఓటు బ్యాంకుగానే బీసీలను చూశాయన్నారు. బీసీ రజకకు చెందిన తాటికొండ శ్రీనివాసరావును ఎంపీపీ చేసింది వైఎస్సార్ సీపీయేనని గుర్తు చేశారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావులు మండలాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీలు ఐ.వెంకటేశ్వరరెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జునరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కరిముల్లా, సర్పంచిలు మేకల చార్లేస్ సర్జన్, వలి, రేణుక, నుసుం చిన ఆంజనేయులు ఆయా ప్రభల నిర్వాహకులు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్‌ను, వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి రవీంద్రను ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శివరామపురంలో టీడీపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

ముండ్లమూరు: గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రజల నుంచి వచ్చిన వినతులు, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశించారు. మండలంలోని పసుపుగల్లు సచివాలయంలో శనివారం మండల స్థాయి అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సమయంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. శాఖల వారీగా గుర్తించిన సమస్యలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటి పరిష్కారానికి మార్గం చూపాలన్నారు. పరిష్కరించలేకుంటే అందుకు సరైన కారణాలు ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. జల జీవన్ మిషన్ పథకం ద్వారా నియోజకవర్గానికి రూ.143 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చింతలపూడిలో నీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకొని తాగు నీరుకు ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు తెలిపారు. వేసవిలో తాగు నీటి సరఫరాకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయానికి రూ.20 లక్షల నిధులు మంజూరు కానునన్నందున అధికారులు, ప్రజాప్రతినిధులు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే మద్దిశెట్టి ఆదేశించారు. ఎంపీడీఓ కుసుమకుమారి, డిప్యూటీ తహసీల్దార్ పుల్లారెడ్డి, ఏఈలు మధుబాబు, హనుమంతరావు, ఈఓఆర్డీ ఓబులేసు, ఏపీఓ కొండయ్య పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా పంటల బీమా

ముండ్లమూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా పంటల బీమా అమలు చేసి సకాలంలో రైతులకు అండగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పసుపుగల్లులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి ఆయా కుటుంబాలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధి వివరించారు. ప్రతి కుటుంబానికి సగటున మూడు లక్షల మేర లబ్ధి చేకూరినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీలో 585 మంది రైతులకు మూడు కోట్ల 20 లక్షలు పంటల బీమా ద్వారా రైతుల ఖాతాల్లో జమైనట్లు తెలిపారు. రైతు భరోసా ద్వారా 822 మంది రైతులు లబ్ధి పొందారన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా డోర్ స్టిక్కర్లను స్వయంగా అంటించి, కుటుంబ యజమానులు, యువత ద్వారా ప్రజా మద్దతు పుస్తకం పూరింపజేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, మండల సచివాలయాల కో ఆర్డినేటర్ మేడికొండ జయంతి, సర్పంచ్ వరగాని బాలసుందరరావు, ఎంపీటీసీ దాసరి పెద అంజయ్య, నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, గర్నెపూడి ప్రసన్నకుమార్, జాన్, జిల్లెలమూడి శివయ్య, బద్రి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ముస్లింల అభ్యున్నతికి చర్యలు

ముండ్లమూరు: ముస్లింల అభ్యున్నతికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. మండలంలోని పసుపుగల్లు ముస్లిం శ్మశాన వాటికలో శనివారం బోరు ఏర్పాటుకు కొబ్బరి కాయ కొట్టి ఆయన పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.50 వేలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మేడికొండ జయంతి, ముస్లిం పెద్దలు మస్తాన్‌వలి, వలి, నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, గర్నెపూడి ప్రసన్నకుమార్, జిల్లెలమూడి శివయ్య పాల్గొన్నారు.


ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టిని సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


బోరు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

● గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని గిద్దలూరు శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు పిలుపునిచ్చారు. స్థానిక చెక్‌పోస్టు వద్ద శనివారం గృహసారథులు, వలంటీర్లు, గ్రామ సచివాలయ కన్వీనర్లతో ఆయన శనివారం సమావేశమయ్యారు. ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలన్నారు. జగనన్న ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పాదయాత్ర చేసిన సందర్భంగా ప్రజల సమస్యలు గుర్తించి సీఎం అయ్యాక నవరత్నాల పథకాలు అమలు చేశారని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు తిరిగి ప్రభుత్వం చేపట్టిన మేలు గురించి, నవరత్నాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. మహిళలకు అమ్మఒడి, ఆసరా, చేయూత వంటి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి క్రమం తప్పకుండా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. గిద్దలూరు వైఎస్సార్ సీపీ పరిశీలకులు శీనయ్య, జెడ్పీటీసీ సారె వెంకట నాయుడు, వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీలు సుభానీ, తిరుమలరాజు, రమణయ్య, సర్పంచ్‌లు శశికళ, హటేల్ పీరా, జయరామిరెడ్డి, రమణరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, నాయకులు బాదం వేణుగోపాల్, బంగారు విశ్వరూపం, చిన్న సుబ్బరాయుడు, గజ్జలకొండ సుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం


తర్లుపాడు: స్టిక్కర్లు ఇస్తున్న ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి


రామాపురంలో స్టిక్కర్లు పంపిణీ చేస్తున్న రమణారెడ్డి

తర్లుపాడు: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, గ్రామ వార్డు అధ్యక్షులు, వలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు పాల్గొంటున్నారు. తర్లుపాడు సీతనాగులవరం, కలుజువ్వలపాడు, గానుగపెంట, పోతలపాడు, సచివాలయాలకు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, తుమ్మలచెరువు మీర్జాపేట సచివాలయాలకు మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లును, నాగేళ్ళముడుపు, తాడివారిపల్లి, కేతగుడిపి సచివాలయాలకు జేసీఎస్ కన్వీనర్ కె. రామాంజనేయరెడ్డిలను ఎమ్మెల్యే కేపీ ఇన్‌చార్జులుగా నియమించారు. వారు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ తిరిగి చేసిన మంచి పనులు, జరిగిన అభివృద్ధి వివరిస్తున్నారు.

జగనన్నే మా భవిష్యత్

పొదిలి రూరల్: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభమైంది. శనివారం 17 సచివాలయాల పరిధిలో ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు వలంటీర్లు ప్రజలను కలిశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను తెలియజేశారు. వారి అభిప్రాయాలను సైతం అడిగి తెలుసుకున్నారు. ప్రజా మద్దతు పుస్తకంలోని 5 ప్రశ్నలు అడిగి ప్రజల అభిప్రాయాలను నమోదు చేశారు. ఇంటి యజమాని సెల్‌ఫోన్‌తో 82960 82960 నెంబరుకు మిస్డ్‌కాల్ ఇప్పించారు. అనంతరం ఇంటి యజమాని అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నూర్జహాన్ బేగం, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లంబ్బారెడ్డి, మాజీ కన్వీనరు జి. శ్రీనివాసులు, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షుడు కొత్తపులి బ్రహ్మారెడ్డి, ఫిరోజ్, మాజీ ఎంపీపీ కె. నరసింహారావు పాల్గొన్నారు.

మా నమ్మకం.. నువ్వే జగన్

గిద్దలూరు రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని 7వ వార్డు కో ఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్‌వలి, 14వ వార్డు కౌన్సిలర్ నాసరి సుభాషిణిల ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా తిరిగారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

బీసీ భవన్ ఏర్పాటుకు సహకరించండి


ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న పీఎల్‌పీ యాదవ్, ఇతర నాయకులు

మార్కాపురం: డివిజన్ కేంద్రమైన మార్కాపురం పట్టణంలో బీసీ భవన్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు కేటాయించేల చూడాలని బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఐ. రంగస్వామి గౌడ్ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డికి శనివారం క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. పట్టణంలో ఉన్న జనాభాలో సగం పైగా బీసీలున్నారని సభలు, సమావేశాలు, శుభకార్యలతో పాటు బీపీ మండల్ యాదవ్, జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే, అంబేడ్కర్ కార్యక్రమలు చేయాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. ఈ నెల 12న మార్కాపురం వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి నిధులు వచ్చేలా చూడాలని కోరారు. అచ్చయ్య, రాజ్‌కుమార్, పురుషోత్తం, బుర్రి చిన్నవెంకటేశ్వర్లు, నాగార్జున పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొంగలవీడు రోడ్డులో ఈ నెల 5వ తేదీన అంజలి అనే గృహిణికి సుబ్బయ్య అనే వ్యక్తికి రేషన్ బియ్యం తీసుకునే వద్ద ఘర్షణ తలెత్తింది. ఈ ఘర్షణలో ఇరుకుటుంబ సభ్యులు ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. సుబ్బయ్య, అతడి కుమారుడు శ్రీనివాసులుపై అంజలి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. ఒంగోలు దిశ డీఎస్పీ పల్లంరాజు శనివారం ఘర్షణ జరిగిన ప్రదేశంలోని సాక్షులను విచారించారు.

శింగరకొండ దర్శిని


అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం. ఉత్తరాయణం చైత్ర మాసం విశాఖ నక్షత్రం తదియ తిథి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర శనివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

నాగులమీరా స్వామికి పూజలు


పెద్దారవీడులో ముజావరులు ఊరేగిస్తున్న పీరు, జెండాలు

పెద్దారవీడు: నాగులమీరాస్వామి ఉరుసును మూడు రోజుల పాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మకాణంలో కొలువుదీరిన పీరుకు ముజావరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి పట్టువస్త్రాలు, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శుక్రవారం అర్ధరాత్రి పూనకం వచ్చిన ముజావరులు పీరును ఎత్తుకుని ఆలయం ప్రాంగణంలో కొద్దిసేపు తిప్పుతూ కలకండను భక్తులకు పంచి పెట్టారు. ఆ సమయంలో కలకండ కోసం భక్తులు పోటీ పడతారు. పీరు వెంట మొక్కుబడులు ఉన్న భక్తులు జెండాలు ఎత్తుకుని తప్పెట్ల, మేళాలతో పూరవీధుల్లో ఊరేగింపుగా ఊరి చివర ఉన్న దర్గా వద్దకు చేరుకుంటారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని వెండి గొడుగులు, నగదు సమర్పించారు. పీరు ఇంటి ముందుకు రాగానే మహిళలు నీటి బిందెతో వారుపోసి బోరుగులను నైవేద్యంగా చెల్లిస్తారు. శనివారం కనుమ పండగ నిర్వహించారు. సాయంత్రం గ్రామస్తుచే కోలాటం ప్రదర్శించారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

వేటపాలెం: అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న టాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై జీ సురేష్ శనివారం తెలిపారు. పందిళ్లపల్లి నుంచి బైపాస్ రోడ్డులో ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసు స్టేషన్‌కి తరలించామని తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశామన్నారు. అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

మహిళా సాధికారతకు కృషి అభినందనీయం


విజేతలైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, సిబ్బంది

మార్కాపురం టౌన్: స్థానిక ఇందిర ఇంజినీరింగ్ కళాశాలలో మహిళ సాధికారతపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు.. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ శనివారం బహుమతులు అందించారు. ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేయడం అభినందనీయమన్నారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు సాధించలేనిది ఏది లేదని నిరుపిస్తున్నారన్నారు. సాంకేతికంగా విజ్ఞానపరంగా అభివృద్ధి చెందినా మహిళలకు రక్షణ విషయంలో ఆందోళనకరణ పరిస్థితులు ఉన్నాయని ఇవి తొలగి పోవాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్‌ఓడీలు కె. రాజశేఖర్‌రెడ్డి, సత్యవాణి, సురేంద్ర రెడ్డి, సాయి బాబా, పుష్పలత పాల్గొన్నారు.

ఆ అవకాశాన్ని వినియోగించుకోవాలి

పుల్లలచెరువు: ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం ఉచిత ప్రవేశాల కోటాను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో శామ్యూల్ జాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం కోటాను సద్వినియోగం చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీలోపు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

నాయకుల ద్వంద్వ వైఖరితో ఉద్యోగుల సమస్యలు జటిలం


మాట్లాడుతున్న వినుకొండ రాజారావు

బేస్తవారిపేట: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మేమే భరోసా అని జబ్బలు చరుస్తున్న నాయకుల ద్వంద్వ వైఖరితో సమస్యలు జటిలమవుతున్నాయని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు అన్నారు. స్థానిక జంక్షన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ద్వంద్వ వైఖరితో కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు రావాల్సిన రాయితీలు రాకుండపోతున్నాయన్నారు. చివరకు ప్రభుత్వమే సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగుల రాయితీకి భరోసా ఇవ్వాల్సి ఉందన్నారు. ఇప్పటికైనా ఉద్యోగ సంఘ నాయకులు ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ జిల్లా నాయకులు రంగస్వామిరెడ్డి, నాయకులు జీవీ ప్రసాద్, అనూరాధ, కృష్ణమోహన్, కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం

కురిచేడు: స్థానిక దర్శి రోడ్డులోని హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వేదమంత్రోచ్చరణల మధ్య హోమం చేశారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించి అన్నదానం చేశారు. భక్తులు ఉదయం నుంచి ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరి స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రికి భజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

చలివేంద్రం ప్రారంభం

దర్శి: ఎండలు మండుతున్న వేళ ప్రజల దాహార్తి తీర్చేందుకు దాతలు ముందుకు రావటం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. శనివారం ఆయన స్థానిక గడియారం స్తంభం సెంటర్లో దాతలు ఏర్పాటు చేసిన వైఎస్సార్ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతృత్వంతో ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తే ప్రజల్లో మంచి పేరు వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, ఎంపీపీ సుధాఅచ్చయ్య, కౌన్సిలర్‌లు మేడగం మోహన్‌రెడ్డి, వీసీ రెడ్డి, మిల్లర్ బుజ్జి పాల్గొన్నారు.